

# భం
# గురువాణి



26 మార్చి, 2026 సంచిక-255

## మూర్ఖులు మహాత్ములను అర్థం చేసుకోలేరు

మూర్ఖులకు ఎంత విడమరచి చెప్పినా అర్థం కాదు.

"మకర ముఖాంతరస్థమగు మాణికమున్ బెకిలింపవచ్చు
బాయక చలదూర్మికా నికరమైన మహోదధి దాటవచ్చు
మస్తకమున బూవుదండవలె సర్పమునైన భరింపవచ్చు
మచ్చిక ఘటియించి మూర్ఖజన చిత్తము దెల్ప నసాధ్య మేరికిన్"

(భర్తృహరి సుభాషితము)

If a fool be associated with a wise man all his life, he will perceive as little as a spoon perceives the taste of soup.

ఒక మూర్ఖుడు తన జీవితకాలమంతా ఒక మహాత్ముని చెంత ఉంటే కూడా ఆ మహాత్మునిలో ఉన్నటువంటి ఉన్నత గుణాలను తెలుసుకుంటాడా? అతనికి సాధ్యము కాదు.

ఏ రీతిగా గరిట అది ఉన్న పాత్రలలో తిరుగుతూ కూడా అది ఆ పాత్రలో ఉన్నటువంటి పదార్థం యొక్క రుచిని తెలుసుకునే శక్తి ఉండదో, అదే రీతిగా ఒక మూర్ఖునికి ఆ మహాత్ముని దగ్గర ఉన్నటువంటి భావ సంపదను, నైతిక గుణాలను, ఆధ్యాత్మిక తత్వాన్ని తెలుసుకోవడానికి సాధ్యం కాదు. కనుకనే పెద్దలంటారు మూర్ఖుని మనసు రంజింప చేయలేమని.

కనుక శిష్య భక్తాదులారా మీరందరూ కూడా మీలో అంతర్గతంగా ఉన్న మూర్ఖపు భావాలను వదిలి ఒక సద్గురువును ఆశ్రయించి ఆ సద్గురువులో ఉన్న సద్గుణాలను, నైతిక తత్వాన్ని మరియు ఆధ్యాత్మిక తత్వాన్ని చక్కగా అర్ధము చేసుకొని, వాటిని మీరు కూడా తూ.చా. తప్పకుండా పాటించి మీ జీవితాన్ని ధన్యం చేసుకోగలరని ఆశిస్తూ ఆశీర్వదిస్తున్నాను.

